
www.prajasakti.com
ప్రజాశక్తి
సోమవారం 19 డిసెంబర్ 2022
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





హక్కులపై అవగాహన అవసరం

ప్రజాశక్తి -కందుకూరు :మైనారిటీ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని కందుకూరు మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శింగరాయకొండ షాదీఖానాలో ఆదివారం సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా కందుకూరు కోర్టు అడి షనల్ జూనియర్ సివిల్ జడ్జి పి. పూర్ణిమ దేవి పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చట్టం దృష్టిలో అందరూ సమా నులేనన్నారు. ప్రతి ఒక్కరూ చట్టానికి లోబడి జీవించాలన్నారు. భారతదేశ రాజ్యాంగపరమైన హక్కులు కాపాడటంలో సుప్రీంకోర్టు ఎల్లప్పుడూ ముం దుంటుందని తెలిపారు. సీనియర్ న్యాయవాది సన్నెబోయిన శ్రీనివాసులు ఈ కార్యక్ర మానికి అధ్యక్షత వహించి మాట్లాడారు. ముస్లిం మత పెద్దలు, న్యాయ సేవా సహాయకులు పంతగాని వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జడ్జి పూర్ణిమాదేవి

మైనారిటీలపై

కక్షపూరిత విధానాలు సరికాదు : ఆవాజ్

ప్రజాశక్తి -నెల్లూరు

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ముస్లిం మైనారిటీలపై కక్షపూరిత విధానాలను అవలంభించడం దారుణమని ఆవాజ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎస్కె రషీద్, ఎమ్‌డి రఫీ అహ్మద్ పేర్కొన్నారు. ఆదివారం మహాత్మగాంధీనగర్‌లో ఆవాజ్ రూరల్ మహాసభ జరిగింది. ఈ మహాసభకు ముఖ్యఅతిథులుగా ఆ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్సులు ఎస్కె రషీద్ ,ఎండి రఫీ అహ్మద్ పాల్గొని మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మత తత్వ అజెండాను అమలు చేస్తూ మైనారిటీలను, దళితులను వేధిస్తుందన్నారు. మైనారిటీ విద్యార్థుల స్కాలర్‌షిప్‌లను కూడా రద్దు చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బిజెపి ప్రభుత్వానికి తొత్తుగా వ్యవహరిస్తుందన్నారు. రాజ్యాంగ విలువలను తుంగలో తొక్కి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తుందన్నారు. రూరల్ పరిధిలో మైనారిటీ ముస్లిముల కోసం షాది మంజులను తక్షణమే నిర్మించాలని డిమాండ్ చేశారు. అక్కచెరువుపాడు వద్ద నిర్మిస్తున్న మైనారిటీల గురుకుల పాఠశాలను వెంటనే పూర్తి చేసి అందుబాటులోకి తేవాలన్నారు. నిరుపేదలైన ముస్లిం మైనార్టీలందరికీ వ్యక్తిగత రుణాలు ఇవ్వాలని అన్నారు. వక్ బోర్డు స్థలాలు ఆక్రమణలకు గురవుతున్నాయని, వాటికి ప్రభుత్వం రక్షణ కల్పించాలన్నారు. ముస్లిముల కబరస్థానులకు మౌలిక వసతులు కల్పించాలన్నారు.



మాట్లాడుతున్న ఆవాజ్ నాయకులు

ఆవాజ్' రూరల్ కమిటీ ఎన్నిక

అధ్యక్ష, కార్యదర్శులుగా షేక్ నజీర్, సయ్యద్ మీరా

మహాసభ అనంతరం 27 మందితో రూరల్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. రూరల్ కమిటీ అధ్యక్షులుగా షేక్ నజీర్ కార్యదర్శిగా సయ్యద్ మీరాలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ జిల్లా నాయకులు ఎస్ఎం భాషా ,ఇమామ్ ,ఖాసీం భాయ్ షేక్ గౌస్ పీర్ ,సయ్యద్ అన్వర్, ఎండి మీరా, షేక్ సంధాని, ఇమామ్ ఖాసిం భాయ్, షేక్ ఖలీల్ ,సిపిఎం రూరల్ కార్యదర్శి బత్తల కష్ణయ్య ,ఆవాజ్ నగర అధ్యక్షులు షేక్ ఫయాజ్ ,ఆవాజ్ నాయకులు షేక్ షానవాజ్ ,షేక్ ఖాలేశా ,షేక్ రోషన్ ,ఎండి అన్వర్ పాల్గొన్నారు.

సంక్షేమ పాలనకు సహకారం : కాకాణి

ప్రజాశక్తి- తోటపల్లిగుడూరు :ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పాలనకు ప్రకృతి కూడా సహకరిస్తోందని వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని వరిగొండ పంచాయతీ లో గడప గడపకు మన ప్రభుత్వం కార్య క్రమం జరిగింది. మంత్రి మట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పాలనకు ప్రకతి సహకరిస్తోంది అనేందుకు జలాశ యాలు కళకళలాడు తుండడమే నిదర్శన మన్నారు. రైతులకు సంబంధించి చంద్రబాబు చేస్తున్న విమర్శ లను ఆయన తిప్పి కొట్టారు. టిడిపి పాల నలో రాష్ట్రంలో రైతులు తీవ్రంగా నష్టపో యారన్నారు. చంద్రబాబు పాలనలో నష్టా లే తప్ప రైతులకు ఒరిగిందేమీ లేదన్నారు. గడపకు మన ప్రభుత్వం కార్యక్ర మం కోసం విచ్చేసిన మంత్రి గోవర్ధన్ రెడ్డికి గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. కా ర్య క్రమంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి చిల్ల కూరు సుధీర్ రెడ్డి, వైసీపీ కన్వీనర్ ఉప్పల శంకరయ్య గౌడ్, స్థానిక వైసీపీ నాయకులు గూడూరు విష్ణుమోహన్ రెడ్డి, కామిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, చిల్లకూరు ప్రవీణ్ కుమార్ రెడ్డి, సునీల్ రెడ్డి, కోసూరు రవీంద్రయ్య పాల్గొన్నారు.



ప్రజలకు అభివాదం చేస్తున్న మంత్రి కాకాణి

'సిపిఎస్'ను రద్దు చేయాల్సిందే..!

యుటిఎఫ్ ఆధ్వర్యంలో '5కె వాక్'

ప్రజాశక్తి-నెల్లూరు

సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ యుటిఎఫ్ ఆధ్వర్యంలో నెల్లూరు నగరంలో ఆదివారం మినీ పాదయాత్ర (5కె వాక్) నిర్వహిం చారు. ఈ పాదయాత్ర నగరంలోని ఎన్‌జిఓ హోం నుంచి గాంధీబొమ్మ సెంటర్ వరకు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడారు. సిపిఎస్ రద్దు చేస్తామంటూ ఉద్యోగ, ఉపాధ్యాయులకు చేసిన హామీని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలన్నారు. అధికారంలోకి వచ్చి మూడున్నరేళ్లు గడిచినప్పటికీ సిపిఎస్ విధానాన్ని రద్దుచేయకపోవడం దారుణమన్నారు. హామీని అమలు చేయకపోగా జిపిఎస్ విధానాన్ని ఉద్యోగులపై రుద్దడం సరికాదన్నారు. సిపిఎస్‌ను రద్దు చేసేదాకా ఉద్యమం చేపడతామన్నారు. జనవరిలో ఉద్యమం ఉధృతం రూపం దాల్చు తుందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ ఎంఎల్‌సి అభ్యర్థి పి. బాబి రెడ్డి , యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్.నవకోటేశ్వరావు ,జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జివి. చలపతి శర్మ ,వి.వి శేషులు, గౌరవాధ్యక్షులు తులసీరాంబాబు, అసోసియేట్ అధ్యక్షులు ఎం.సి అచ్చయ్య, కోశాధికారి ఎ. మురళీధ రరావు , జిల్లా కార్యదర్శులు కె.నాగిరెడ్డి, ఎన్. సురేంద్రబాబు, జి.దయాకర్ పాల్గొన్నారు.



5కె వాక్ నిర్వహిస్తున్న యుటిఎఫ్ నాయకులు

విద్యా సంస్థల్లో టాస్క్‌ఫోర్స్ కమిటీలు తప్పనిసరి

ప్రజాశక్తి-నెల్లూరు

ప్రతి విద్యా సంస్థలో పిల్లల భద్రత, వేధింపుల నుంచి రక్షణకు సంబంధించి సుప్రీం కోర్టు ఆదేశాలు అమలయ్యే విధంగా విద్యార్థులు, తల్లిదండ్రులు, అధికారులతో కూడిన "టాస్క్ ఫోర్స్" కమిటీలను విధిగా ఏర్పాటు చేయాలని ది పేరెంట్స్ అసోసియేషన్ ఆఫ్ ఎపి డిమాండ్ చేసింది. ఆదివారం జెడ్‌పి సమావేశ మందిరంలో ది పేరెంట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ఆధ్వర్యంలో "విద్య వ్యాపారమా...?, విద్య హక్కు– పిల్లల భవిష్యత్తు" అనే అంశంపై రాష్ట్ర సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ది పేరెంట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు శిఖరం నరహరి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ విద్యా పరిరక్షణ కమిటీ కన్వీనర్ డి. రమేష్ పట్నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1994లో ప్రయివేటు పాఠశాలల యాజమాన్యాలపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు అనుగుణంగా ఏ ఒక్క పాఠశాల నడుచుకోకపోవడం బాధాకరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 2021లో పాఠశాలలపై తల్లిదండ్రులకు కొన్ని హక్కులను కల్పించడంతోపాటు కొన్ని నిబంధనలను విధించిందన్నారు. ఆ నిబంధనలు కాగితాలకే పరిమితం అయ్యాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివద్ధికి ఎంతో కషి చేస్తున్నామని చెప్పినా ప్రయివేటు పాఠశాలలో జరుగుతన్న ఘటనలపై ఎలాంటి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవన్నారు. హైకోర్టు అడ్వకేట్ హెల్ప్ గ్రూప్ కన్వీనర్ జీ.వీ. నాగరాజారావు మాట్లాడుతూ యాజమాన్యాలను, వారి ఆగడాలను అడ్డుకునేందుకు ఎన్నో చట్టాలు ఉన్నాయన్నారు. వాటిని అమలు చేసే ప్రభుత్వ వ్యవస్థ సరిగా లేదని అభిప్రాయపడ్డారు. రాష్ట్ర అధ్యక్షుడు శిఖరం నరహరి మాట్లాడుతూ ప్రభుత్వం చేసే చట్టాలను ,కోర్టుల తీర్పులను లెక్కచేయకుండా వ్యవహరిస్తున్న ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలపై ప్రభుత్వం కఠిన వైఖరి అవలంబించాలని డిమాండ్ చేశారుఉపాధ్యక్షుడు భవనాసి సురేష్, అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జంషీర్ మాట్లాడారు. ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ నాయకులు, జర్నలిస్ట్ రావూరి రమేష్, కార్యదర్శి కే శ్రీనివాసులు రెడ్డి, సభ్యులు ఉడత రాజశేఖర్, కే శ్రీకాంత్ రెడ్డి, వాసుదేవరావు, హరినాథ్ రెడ్డి, హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఎడ్యుకేషన్ వింగ్ జిల్లా చైర్మన్ మహేష్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నాయకులు



పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎంఎల్ఎ మహీధర్‌రెడ్డి

వైసిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి -కందుకూరు : ఉలవపాడు మండలం కరేడు గ్రామ తెలుగుదేశం పార్టీకి చెందిన 11 కుటుంబాలు వైసిపిలో చేరాయి. కందుకూరు వైసిపి కార్యాలయంలో ఆదివారం ఎంఎల్ఎ మహీధర్ రెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి స్వాగతం పలికారు. ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులమై పార్టీలో చేరినట్లు ఆయా కటుంబాలు ప్రకటిం చాయి. పార్టీలో చేరిన వారికి అన్ని విధాలుగా అండగా ఉంటానని ఎంఎల్ఎ తెలిపారు. కార్యక్రమంలో వైసిపి కందుకూరు నియోజకవర్గం పరిశీలకులు కొమ్మూరి కనకరావు పాల్గొన్నారు.

రథం బహూకరణ


ప్రజాశక్తి -కందుకూరు

శ్రీ స్కంధపురి సోమేశ్వర స్వామి వారి దేవస్థానానికి శ్రీ కంఠం సదాశివ రావు జ్ఞాపకార్థం వెంకట లక్ష్మీ నారాయణరావు కుటుంబ సభ్యులు రూ.5,50,000 విలువగల రథాన్ని ఆదివారం వితరణగా అందజేశారు. దాతలు, కమిటీ సభ్యులు తానికొండ ప్రసాద్ రావు, ఇప్పగుంట మాధవరావు, తాత జలేంద్ర ,దాసరి శ్రీనివాసరావు, ఆలయ ప్రదాన అర్చకులు పల్లెకొండ కుమారస్వామి ,ఫణి స్వామి, కంద్రా మాధవరావు (గురుస్వామి), ఆలయ ఇఒ రవీంద్రనాథ్ పాల్గొన్నారు.



పార్టీ బలోపేతానికి కృషి : వైసిపి

ప్రజాశక్తి-కందుకూరు :కందుకూరు నియోజకవర్గంలోని ఐదు మండలాల జెడ్‌పిటిసిలు, ఎంపిపిలు, వైసిపి మండల కన్వీనర్లతో నియోజకవర్గ స్థాయి సమీక్ష ఆదివారం జరిగింది. ఈ సమావేశానికి ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి, పార్టీ కందుకూరు నియోజకవర్గ పరిశీలకులు కొమ్మూరి కనకారావు హాజం య్యారు. పార్టీ త్వరలో చేపట్టబోయే సచివా లయ కన్వీనర్లు, గృహ సారధు లను నియ మించే విధి విధా నాలను, అర్హతలపై చర్చించారు. ఈనెల 25వ తేదిలోపు సచివాలయ కన్వీనర్ల నియామకం పూర్తిచేయాలని సమావేశంలో నిర్ణయించుకున్నారు.



మాట్లాడుతున్న కనకారావు

రుణం చెల్లించలేదని దాడి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :తీసుకున్న బాకీ తిరిగి చెల్లించ లేదని రుణగ్రస్తుడిపై దాడికి పాల్పడ్డారు. పోలీసుల వివరాల మేరకు ముత్తుకూరు మండలం పైనంపురం గ్రామానికి చెందిన కావలి శ్రీనివాసులుపై తోటపల్లిగూడూరు మండలానికి చెందిన కొందరు వ్యక్తులు ఆదివారం రాత్రి దాడికి పాల్పడ్డారు. శ్రీనివాసులు రూ. 30 వేలు రుణం తీసుకున్నారు. బాకీ వసూలు కోసం వచ్చిన వారికి శ్రీనివాసులుకు మధ్య వాగ్వివాదం జరిగింది. దాంతో బాకీ వసూలు కోసం వచ్చిన వ్యక్తులు శ్రీనివాసులు పై దాడి చేశారు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడ్డ వ్యక్తిని చికిత్స కోసం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వైసిపి పాలనలో బిసిలకు అన్యాయం : టిడిపి

ప్రజాశక్తి -కందుకూరు : పట్టణంలోని 30వ వార్డు నాంచారమ్మ కాలనీ ప్రాంతంలో ఆదివారం ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన రచ్చబండ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు మాట్లాడుతూ బీసీలను అన్ని రకాలుగా ప్రోత్సహించి, అభివద్ధి చేసింది తెలుగుదేశం పార్టీయేనని తెలిపారు. బీసీల కోసం ప్రత్యేక కార్పొరేషన్లు ఏర్పాటు చేసి ఎంతో మందికి రుణాలు అందజేశామని, రాజ కీయంగాను ఎన్నో అవకాశాలు కల్పించామని తెలిపారు. బీసీలలో ఎక్కువ మందిని చట్టసభలకు పంపిన ఘనత కూడా తమదేమన్నారు. కానీ వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత బీసీల కోసం కొత్తగా చేసిందేమీ లేదని మల్లేశ్వరరావు విమర్శించారు. పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, వార్డు నాయకులు పసుపులేటి రమణయ్య, నీలి శెట్టి శివరామకష్ణ, భోగి శెట్టి మోహన్ రావు, రమణయ్య, రవీంద్ర, కొండయ్య, పసుపులేటి సురేంద్ర, నలబోతుల మురళి, రాష్ట్ర బీసీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి చిలకపాటి మధు, రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యనిర్వాహ కార్యదర్శి నరేంద్ర, నెల్లూరు పార్లమెంట్ కష్ణ బలిజ బీసీ సాధికార సమితి కోఆర్డినేటర్ పసుపులేటి శ్రీనివాసులు, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పులి నాగరాజు, పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు సవిడిబోయిన కష్ణ పాల్గొన్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న టిడిపి నాయకులు

కందుకూరు మండలంలో.. అనంతసాగరం గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం ఆదివారం జరిగింది. పాల్గొన్న మండల పార్టీ అధ్యక్షుడు నార్నే రోశయ్య మాట్లాడారు. మాచర్ల సంఘటనలో వైసీపీ నేతల పాత్ర స్పష్టంగా కనిపిస్తున్నా, పోలీసులు వారిని వదిలేసి ప్రతిపక్ష పార్టీ నేతలపై కేసులు పెట్టడం దుర్మార్గమన్నారు. గ్రామ పార్టీ అధ్యక్షుడు బైరపునేని రమణయ్య, కందుకూరు మండల రైతు అధ్యక్షుడు గోగినేని శివరామయ్య, సీనియర్ నాయకులు బైరపునేని కోటయ్య, లక్ష్మీనారాయణ, ఆత్మకూరు చెంచయ్య, చదలవాడ మాలకొండయ్య, బండి మాలకొండయ్య, గౌడ పేరు సుబ్బయ్య, ఏసు, తిరుపాలు పాల్గొన్నారు.

ఉలవపాడులో.. ఉలవపాడు మండలంలోని ఉలవపాడు గ్రామం పడమర ఎస్టీ కాలనీలో ఆదివారం ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం జరిగింది. తెలుగుదేశం పార్టీ నేతలు కాలనీలోని ప్రతి ఇంటికి తిరిగి సమస్యలు తెలుసుకున్నారు. మండల పార్టీ అధ్యక్షుడు రాచగర్ల సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, ఎంపీటీసీ దార్ల ఎలమందమ్మ, గ్రామ పార్టీ అధ్యక్షుడు అంచు పోగు వాసు, ఆత్మకూరు మాజీ సర్పంచ్ అమరనేని రాములు, క్లస్టర్ ఇంచార్జ్ బెల్లం కష్ణమోహన్, నెల్లూరు పార్లమెంటు తెలుగు యువత అధికార ప్రతినిధి ముద్దసాని మహేంద్ర, మండల తెలుగు యువత అధ్యక్షుడు తొట్టెంపూడి మాల్యాద్రి, బూత్ కన్వీనర్ రావినూతల రవి, మండల బీసీ సెల్ జనరల్ సెక్రెటరీ శ్రీనివాసులు పాల్గొన్నారు.

గుడ్లూరు మండలంలో : గుడ్లూరు మండలంలోని స్వర్ణాజీపురం గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు ఆధ్వర్యంలో పార్టీ నేతలు గ్రామంలో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. నాయకులు కాకు నాగేశ్వరరావు, చీర్ల మాలకొండయ్య, క్లస్టర్ ఇంచార్జ్ ఉమ్మనేని సుబ్బారావు, బబ్బూరి నాగేశ్వరరావు, పువ్వాడి వేణుగోపాల్, మేకపోతుల రాఘవయ్య, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు మద్దసాని కష్ణ పాల్గొన్నారు.

చిన్మయ మిషన్ ఆధ్వర్యంలో

'ప్రకాశం'లో ముగ్గుల పోటీలు



ముగ్గులు వేస్తున్న విద్యార్థినులు

ప్రజాశక్తి -కందుకూరు

స్వామి వివేకానంద, డాక్టర్ అబ్దుల్ కలాం వంటి మహనీయులను యువత ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని చిన్మయ మిషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ. రామ్ ప్రసాద్ ఉద్బోధించారు. ధనుర్మాసరాకను ఆహ్వానిస్తూ ఆదివారం ప్రకాశం ఇంజినీరింగ్ కాలేజీలో చిన్మయ మిషన్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు రంగవల్లు (ముగ్గుల) పోటీలు నిర్వహించారు. మొత్తం సుమారు 300 మంది విద్యార్థినులు ఈ పోటీలో పాల్గొన్నారు. విజేతలుగా నిలిచిన 9 మందికి భారీ స్థాయిలో బహుమతులను పంపిణీ చేయించారు. ఈ పోటీలలో పాల్గొన్న వారందరికీ బహుమతులు అందజేయడం విశేషం. స్వామి వివేకానంద భగవద్గీత మోటివేషనల్ తదితర మూడేసి పుస్తకాలతో పాటు కప్పులను అందించారు. రామ్ ప్రసాద్ మాట్లాడుతూ డాక్టర్ అబ్దుల్ కలాం, సచిన్ టెండూల్కర్, కపిల్ దేవ్ ఇలా మహనీయుల చరిత్రను తరిసి చూస్తే ఒక్కరోజులో సునాయాసంగా ఆ జాబితాలో చేరలేదని గుర్తు చేశారు. విద్యార్థులు కూడా సముచిత లక్ష్యంతో నిత్యం కష్టపడితే విజేతలవుతారన్నారు. ఆధునిక సాంకేతిక సాధనతో పాటు సంప్రదాయాలు, విలువ కాపాడుకోవాలన్నారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న కరస్పాండెంట్ కంచర్ల రామయ్య మాట్లాడుతూ సేవా భావాలను తమ విద్యార్థుల్లో పెంపొం దించడం ఈ కార్యక్రమం దోహదపడ ుతుందన్నారు. ముగ్గుల కళాత్మకతను వెలుగు తీయడం తమ కాలేజీకి ఎంతో మేలు చేసినట్లు యిందని రామయ్య చిన్మయ మిషన్ కు కతజ్ఞతలు తెలిపారు.

కుమారస్వామిరెడ్డి సహకారం

ఇంత భారీగా చిన్మయ మిషన్ రంగోలి పోటీల నిర్వహణకు మూలం బత్తిన కుమార స్వామి రెడ్డి పరిపూర్ణ సహాయ సహకారాలను నిర్వహకులు వెల్లడించారు. జిల్లాలోని ఏ కార్యక్రమం విజయములోనైనా ఆయనదే కీలకపాత్రగా వారు అభివర్ణించారు. బహుమతులు, రంగులు, భగవద్గీత, స్వామి వివేకానంద, మోటివేషనల్ తదితర పుస్తకాల పంపిణీకి లక్షలాది రూపాయలు కుమారస్వామిరెడ్డి చిన్మయ మిషన్ కు అందజేస్తున్నారన్నారు.కాలేజీ ఆవరణలో విద్యార్థినులకు కేటాయించే ముగ్గుల ఏరియా బాక్సుల రూపకల్పన, పర్యవేక్షణలో ఏ. రామ్ ప్రసాద్, కే.లీలా మోహన్ రెడ్డి, టి. ప్రసాద్ రావు లు ఆధ్వర్యంవహించారు. ఏ పద్మజారాణి, కే.లక్ష్మి, జె.జ్యోతి న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. కార్యక్రమం ఆది నుంచి అకాడమిక్ ఇన్ చార్జీ ఎస్. ఎం.మీరావాలి పర్యవేక్షించారు.



విద్యార్థినులకు బహుమతులు అందజేస్తున్న కంచర్ల రామయ్య

'ఇందూరుపల్లి'కి సన్మానం

ప్రజాశక్తి-నెల్లూరు


గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఇటీవల ఆ సంఘం రాష్ట్ర కమిటీ ఉపాధ్యాక్షులుగా ఎన్నికైన ఇందూరుపల్లి మణికి ఆదివారం అభినందన సభ నిర్వహించారు. ఆదివారం జెట్టిశేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన ఈ కార్య క్రమంలో ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు సచివాలయ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపా ధ్యక్షులుగా ఎన్నికైన ఇందూరుపల్లి మణిని సన్మానించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎపిజిఈఎ జిల్లా అధ్యక్షులు వై. రమణా రెడ్డి మాట్లాడుతూ గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులకు ఏ విధమైన సమస్యలు వచ్చిన ముందుండి ఆ సమస్య పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షునిగా ఎన్నికైన మణి రాష్ట్ర కమిటీ కి జిల్లా కమిటీ మధ్య సంధాన కర్త పనిచేస్తూ అసోసియేషన్ అభివద్ధికి కషి చేయాలన్నారు. ఏపిజిఈఏ జిల్లా కార్యదర్శి మల్లిఖార్జున, విడబ్ల్యూఎస్‌జిఈఎ జిల్లా అధ్యక్షులు షేక్. బషీర్ అహ్మద్ మాట్లాడారు.రాష్ట్ర కమిటీకి ఎన్నికై మణి మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ ఎన్నికైయందుకు సహకరించిన రాష్ట్ర నాయకులు రవీంద్ర బాబుకు, విడబ్ల్యూఎస్‌జిఈ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్సులు అబ్దుల్ రజాక్, సత్య నారాయణకు, ఏపిజిఈఎ జిల్లా అధ్యక్ష కార్యదర్సులు రమణ రెడ్డి, మల్లి కార్జునకు, జిల్లా నాయకులు బషీర్ అహ్మద్ తదితరులకు ధన్యవాదాలు తెలిపారు. గ్రామ వార్డు సచివాలయ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా నాయకులు స్నేహలత వెంకటేశ్వర్లు మనోజ్ ,మస్తాన్ బాబు, విజయ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నాయకులు

బదిలీల గడువు పొడిగించాలి

ప్రజాశక్తి -కందుకూరు :రాష్ట్ర ప్రభుత్వం ప్రకటిం చిన టీచర్ల బది లీలలో భాగంగా ఆన్లైన్ అప్లికేషన్ నమోదు చేయుటకు మరో రెండు రోజులు సమయం పొడిగించాలని బిటిఎ డిమాండ్ చేసింది. 2021 ట్రాన్ఫర్ లలో బదిలీ అయిన ఉపాధ్యాయులకు పాత స్టేషన్ పాయింట్లు కేటాయించాలని బహుజన టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లగుంట మోహన్ రావు కందుకూర్ జోన్ బి టి ఏ సమావేశంలో డిమాండ్ చేశారు. బి టి ఏ నాయకులు బండి గోవిందయ్య ,షేక్ అబ్దుల్లా, సంఘ మహేంద్ర కొప్పోలు శ్రీనివాసరావు, శంకర్, రవీంద్ర, వెంకటేశ్వర్లు, కే.శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బిటిఎ నాయకులు

నేడు అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి-నెల్లూరు

విద్యుత్ అవసరాలను దష్టిలో పెట్టుకొని ఇంధన పొదుపు చర్యల ఆవశ్యకతను వారోత్సవాల సందర్భంగా ప్రజలకు అవగామన కల్పిస్తున్నారు. అందులో భాగంగా నేడు నగరంలో అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ఎపిఎస్పిడిసిఎల్ ఎస్ఇ బి.వెంకట సుబ్బయ్య తెలిపారు. ఆదివారం నగరంలోని విద్యుత్తు భవన్‌లో ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 14వ తేదీ నుంచి 20వ తేది వరకు జిల్లా వ్యాప్తంగా ఇంధన పొదుపు వారోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగా నగరంలో విద్యుత్తు శాఖ చేపడుతున్న అవగాహన ర్యాలీ కార్యక్రమంలో కలెక్టర్ కెవిఎన్ చక్రధర్‌బాబు పాల్గొంటారన్నారు. ఈ ర్యాలీ మధ్యాహ్నం 3.00 గంటలకు ప్రారంభించనున్నట్లు తెలిపారు.

వైసిపిలో వర్గ విభేదాలు

ప్రజాశక్తి-కొండాపురం : ఉదయగిరి నియోజకవర్గ వైసిపి పరిశీలకులు కె.ధనుంజయరెడ్డి శనివారం మండలంలో పర్యటించడంతో ఒక్కసారిగా వర్గ విభేదాలు బహిర్గతమయ్యాయి. తొలత ప్రస్తుత వైసిపి మండల కన్వీనర్ చీమల రాజేంద్రప్రసాద్ నివాసంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిటిసిలు పలువురు సర్పంచులు హాజరయ్యారు. ఎంపిపికి సమాచారం ఇవ్వనప్పటికీ రాకపోవడంతో ఎంపిపి ఎక్కడ అని పరిశీలకులు అడిగారు. అయితే సమాచారం ఇచ్చినా రాలేదని చెప్పడంతో సమస్య అక్కడితో ముగిసింది. అనంతరం స్థానికంగా ఉన్న వైసిపి నాయకుడు రామినేని వెంకయ్య నివాసంలో వైసిపికి చెందిన మరోవర్గం సమావేశంలో వారిని కలిసి వారి దగ్గర నుండి కూడా అభిప్రాయ సేకరణ చేశారు. పరిశీలకులు పార్టీలో ఉన్న విభేదాలు ఎంపిపి నాయకులతో కార్యకర్తలతో ఎలా మెసులుకుంటున్నారని అడిగి తెలుసుకున్నారు. అనంతరం రేణమాలలోని వైసిపి నాయకుడు క్రిష్ణాసినేని సుబ్బారెడ్డి నివాసంలో వైసిపి నాయకులు కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. సాయిపేటలో గ్రామ సచివాలయంలో ప్రస్తుత జెడ్‌పిటిసి వై వెంకట్రావు ఎంపిపి భర్త బొడ్డు మాధవరెడ్డి కొందరు వైసిపి నాయకులతో సమావేశం నిర్వహించారు. ఇలా వేరువేరు ప్రాంతాలలో ఒకే పార్టీకి సంబంధించిన నాయకులను కలవడం అభిప్రాయ సేకరణ పరిశీలకులు చేయడంతో పార్టీలో ఎంత అసమ్మతివుందో గ్రూపులు ఉన్నాయో బయటపడింది. ఇదిలా ఉంటే సాయిపేట సచివాలయం సమావేశం నిర్వహించడానికి ప్రతిపక్షాలు తప్పుబట్టాయి. అధికార పార్టీ నాయకులు సమావేశం నిర్వహించడం ఏమిటని వారు అంటున్నారు. అందులోనూ ఒక జెడ్‌పిటిసి, ఎంపిపి భర్త స్వయంగా ఈ కార్యక్రమం నిర్వహించడం చర్చనీయాంశంగా మారింది. అలాగే సమావేశం నిర్వహించిన ప్రతిచోట సొంత పార్టీకి చెందిన సర్పంచులు ఎంపిటిసిలు, కార్యకర్తలు తమను ప్రతిపక్షం కన్నా హీనంగా చూస్తున్నారని ఒక వ్యక్తి చేతికి పెత్తనం అప్పజెప్పి మూడు సంవత్సరాలు పార్టీ కార్యాలయంలోకి వచ్చినప్పటికీ తమను ప్రభుత్వ కార్యాల వద్దకు వెళితే తమకు ఏ పని చేయకపోగా ముందుగానే ఆదేశాలిచ్చి ఇంతకాలం తమను వేధిస్తున్నారని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అంతేకాకుండా పార్టీ కోసం ఇంతకాలం కష్టపడిన తమనే ప్రతిపక్ష పార్టీలతో చేతులు కలిపి వారి వద్ద పెద్ద ఎత్తున ముడుపులు తీసుకుని తమపై అక్రమ కేసులు కూడా బనాయించారని, సొంత పార్టీ నేతలే వాపోయారు. పరిస్థితిని గమనించిన పరిశీలకులు ధనుంజయరెడ్డి పార్టీకి సంబంధించిన కార్యకర్తల సర్పంచుల మనోభావాలను దృష్టిలో పెట్టుకుని రాబోయే కాలంలో ఇటువంటి సమస్యలు తలెత్తకుండా చూస్తానని మీ సమస్యలన్నిటినీ ఒక్కొక్కటిగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అయితే అది జరుగుతుందో లేదో వేచి చూడాల్సి ఉంది.

పంచాయతీలకు నిధులు కేటాయించాలి

ప్రజాశక్తి-సీతారామపురం : మండలంలోని అన్ని పంచాయతీలకు నిధులను కేటాయించాలని గుండుపల్లి సర్పంచ్ చెప్పిడి తిరుపతిరెడ్డి కోరారు. ఆదివారం రాష్ట్ర పంచాయతీరాజ్ రూరల్ డెవలప్‌మెంట్ సలహాదారుడు పోతిరెడ్డి నాగార్జున రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పంచాయతీ నిధులు త్వరగా కేటాయించి మండలం అభివృద్ధికి సహకారం అందించాలని ఆయన కోరారు.

చర్చికి మైక్‌సెట్ వితరణ

ప్రజాశక్తి-సీతారామపురం : మండలంలోని చిన్నగాంపల్లి పంచాయతీ పరిధిలో ఉన్న మరియాపురం చర్చికి మైక్‌సెట్‌ను ఆదివారం సర్పంచ్ మునగాల రామచంద్రారెడ్డి వితరణ చేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఆయనకు శాలువాతో సత్కరించి ధన్యవాదాలు తెలిపారు. అంతకుముందు చిన్నగాంపల్లి నుండి మేళతాళాలతో ఊరేగింపుగా చర్చి వరకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

ఆదరణ కేంద్రంలో మినీ క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి-బిట్రగుంట : కొండాపురం మండలం ఆదిమూర్తిపురం సెయింట్ జోసెఫ్ హైస్కూల్ విద్యార్థులు మండలంలోని భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ ఆదరణ కేంద్రంలో ఆదివారం మినీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు పాటలు, నాట్యం ద్వారా ఆదరణ కేంద్రంలోని అనాథలను అలరించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ డాక్టర్ సింహాద్రి మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ సందర్భంగా అనాథల ఆనందం కోసం విద్యార్థులు మంచి కార్యక్రమాలను నిర్వహించినందుకు సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రెవరెండం డాక్టర్ విల్సన్ బాబు, పాఠశాల ప్రిన్సిపల్ సిస్టర్ రాయ్ ఇమ్మక్యులేట్, రాబిన్ ఆదరణ నిర్వాహకురాలు కట్టిపల్లి భవాని, ప్రసాద్, ఆదరణ కేంద్రంలోని సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

సిసిరోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-సీతారామపురం : మండలంలోని బసినేనిపల్లి పంచాయతీలోనీ సీతారామపురం- ఉదయగిరి ప్రధాన రహదారి నుంచి రామయ్య స్వామి ఆశ్రమం వరకు సిమెంటు రోడ్డు నిర్మాణానికి ఆదివారం వైసిపి నాయకుడు చింతంరెడ్డి సుబ్బారెడ్డి శంకుస్థాపన చేశారు. ఉదయగిరి ఎంఎల్ఎ మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి సహకారంతో జెడ్‌పినిధులు, ఎంపిపి నిధులతో రోడ్డు పూర్తి చేయనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో రామయ్యస్వామి, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు బాలినేని ప్రవీణ్‌కుమార్, సత్తెనపల్లి చిన్నయ్య, తమ్మిశెట్టి శ్రీనివాసులు, వల్లెపు వేంకటాద్రి, తదితరులున్నారు.

నిత్యావసర వస్తువులు పంపిణీ

ప్రజాశక్తి-కావలి : స్థానిక నవవికాస్ సెంటర్‌లో డి.ఆర్. విశ్వోదయ సేవాసమితి ఆధ్వర్యంలో ఆదివారం విశ్వోదయ రెక్టార్ దొడ్లవిన కుమార్ రెడ్డి, దొడ్ల లక్ష్మీ ఆధ్వర్యంలో పేద వృద్ధులకు, వెంగళరావు నగర్‌లోని తమ కార్యాలయంలో 60మందికి సుమారు రూ.60వేలు విలువ చేసే నెలసరి బియ్యం, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా ప్రముఖ వైద్యులు, సుగర్ వ్యాధి నిపుణులు డాక్టర్ సుధీర్ కుమార్‌రెడ్డి వారి భార్య స్వాతి పాల్గొన్నారు. సేవాసమితి వృద్ధులకు ఆరోగ్య సమస్యలు ఏర్పడితే వారికీ ఉచితంగా వైద్యం చేస్తానన్నారు. సేవా సమితి డైరెక్టర్ తాతిరెడ్డి అధ్యక్షత వహించి మాట్లాడుతూ విద్యాప్రదాత డి.ఆర్ సేవలను విశ్వోదయ ఆశయాలను వివరించారు. విశ్వోదయ సేవాసమితి డైరెక్టర్ కూనం తాతిరెడ్డి, డాక్టర్ రామ్‌సెంటర్ చైర్మన్ మనోహరరెడ్డి, సభ్యులు నల్లూరి రామకృష్ణ, అమరావతి, యామిని, సతీష్‌సింగ్, జవహర్ భారతి విద్యార్థులు పాల్గొన్నారు.

టివిఎస్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో...

ప్రజాశక్తి-కావలి : టివిఎస్ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం కావలి మండలంలోని తాళ్లపాలెం గ్రామంలో ఎయిడ్స్ ఆదరణ కేంద్రంలో ఉన్న పేదవిద్యార్థులకు ప్రొవిజన్స్ వితరణ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ తోట.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మొట్టమొదటిసారిగా ఈ ట్రస్టును 2019 సంవత్సరంలో స్థాపించినప్పుడు బియ్యం, పండ్లు, ప్రొవిజన్స్, ఆహారం ఈ ఎయిడ్స్ ఆదరణకేంద్రానికి అందజేశారని తెలిపారు. మళ్లీ ఎయిడ్స్ ఆదరణకేంద్రం అభ్యర్థన మేరకు, విద్యార్థుల పోషణ నిమిత్తమై ఆదివారం ప్రొవిజన్లు పంపిణీ చేశారు. ఆదరణ కేంద్రం నిర్వాహకులు సిస్టర్ జెస్సీ, ట్రస్ట్ సెక్రటరీ గాదిరెడ్డి.హరనాథ్, బీస్ అధ్యక్షులు నాగిశెట్టి.శ్రీనివాసరావు, కొండాపురం మండల జెవివి అధ్యక్షులు వై.రమణయ్య, ట్రస్ట్ సభ్యులు దామిశెట్టి.సురేంద్రబాబు, గాదిరెడ్డి.మురళీకృష్ణ, విద్యార్థులు, తదితరులున్నారు.

గడపగడపకు మన ప్రభుత్వం

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం పాత బిట్రగుంట గ్రామంలో ఆదివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి హాజరై గడపగడపకు వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల పక్షపక్షపాతిగా ఉంటూ పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తుందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం పని చేస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ రఘు, మేకల శ్రీనివాసులు, గ్రామస్తులు, వైసిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా పోలేరమ్మ జాతర

ప్రజాశక్తి-బిట్రగుంట : మండలంలోని మంగమూరు గ్రామంలో ఆదివారం సర్పంచ్ రావి సుప్రజ, ఉప సర్పంచ్ రావి వినోద్ ఆధ్వర్యంలో వైభవంగా పోలేరమ్మ జాతరను శాస్త్రవేత్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామంలోని ప్రజలు చుట్టు పక్కల గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రావి వినోద్ మాట్లాడుతూ గ్రామస్తుల సహకారంతో జాతరను శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలతో వైభవం గా నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు,భక్తులు తదితరులున్నారు.



నిరుపేదలకు అన్నదానం

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణ నివాసులు, వృత్తి రీత్యా కలిగిరి పోలీసు స్టేషన్‌లో ఎఎస్‌ఐగా విధులు నిర్వహిస్తున్న ఒట్టూరు.శ్రీనివాసులు తన మనవడు, కొడుకు, కోడలు ఒట్టూరు.నవ్యతేజ-శరణ్య కుమారుడైన ఒట్టూరు లిషన్‌రామ్, అన్నప్రాసన సందర్భంగా ఆదివారం సంయుక్త సేవాసంస్థ ద్వారా సంస్థ కార్యాలయంలో పేద పిల్లలకు అలాగే కాలేరుగుంట సమీపంలో ఉన్న గిరిజనులకు చికెన్ బిర్యానీ గుడ్లు అరటిపండ్లు అందజేశారు. కార్యక్రమంతో డాక్టర్ బెజవాడ రవి కుమార్, సంస్థ అధ్యక్షుడు సురేంద్ర, లిఖిత, ఝాన్సీపాల్గొని భోజనం వితరణ చేశారు.

విద్యార్థి మృతి


ప్రజాశక్తి-కలిగిరి : ఈతకు వెళ్లి భైరవకోనలో విద్యార్థి మృతి చెందిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. వివరాల మేరకు.. మండలంలోని పెద్దపాడు గ్రామానికి చెందిన హర్షద్ జెడ్‌పి హైస్కూల్‌లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థి 5 మంది స్నేహితులతో కలిసి భైరవకోన కొండపై నీటిని చూసేందుకు సరదాగా వెళ్లారు. ఈత కొట్టడానికి నీటి గుండంలో దిగి ఈతకొడుతూ ప్రమాదవశాత్తు హర్షద్ నీటిలో మునిగిపోవడంతో ఊపిరి ఆడక చనిపోయాడు. స్నేహితులు విషయాన్ని దాచిపెట్టారు. అబ్బాయి తల్లిదండ్రులు కలిగిరి పోలీస్ స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదు చేశారు. దర్యాప్తులో భాగంగా సమాచారం అందుకున్న ఎస్ఐ సూర్య ప్రకాష్ రెడ్డి అక్కడకు వెళ్లి మృతదేహం బయటకు తీసి పోస్ట్‌మార్టం నిమిత్తం వైద్యశాలకు తరలించినట్లు తెలిపారు.

మహిళల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

ప్రజాశక్తి-నెల్లూరు

మహిళలు అభివృద్ధి చెందిన రోజే సమాజం అభివృద్ధి వైపు పరుగులు తీస్తుందన్న సంకల్పంతో రాష్ట్రప్రభుత్వం ప్రభుత్వం పలుసంక్షేమ పథకాలను అమలు చేస్తుంది. రాష్ట్ర వ్యాప్తంగా స్త్రీ నిధి, సున్నా వడ్డీ, ఆసరా, వైఎస్ఆర్ చేయూత పథకాలు, కాగా 'వైఎస్ఆర్ చేయూత పథకం' ద్వారా జిల్లాలో మూడువిడతల్లో ఇప్పటి వరకు మహిళల బ్యాంకుఖాతాల్లో రూ.645 కోట్ల నగదు జమచేసింది. జిల్లాలో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ఈ పథకం ఏ విధంగా దోహదపడుతుందని డిఆర్‌డిఎ పిడి సాంబశివారెడ్డి మాటల్లో...

డిఆర్‌డిఏ పీడీ సాంబశివారెడ్డి



ఇంటర్వ్యూ

ప్రశ్న: మహిళా సంక్షేమం, ఆర్థిక భరోసా కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏయే పథకాలు అమలు చేస్తుంది. వాటి పేర్లు చెబితే..?

జవాబు: రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం పాలనలో మహిళా సంక్షేమానికి, మహిళ ఆర్థిక భరోసా కల్పించేందుకు పలు సంక్షేమ పథకాలు అమలు చేసేందుకు శ్రీకారం చుట్టింది. వాటిల్లో ప్రముఖంగా వైఎస్ఆర్ చేయూత పథకం, ఆసరా, స్త్రీ నిధి, సున్నా వడ్డీ పథకాలు. ఈ పథకాల అమలులో భాగంగా మహిళలకు, వితంతు మహిళలకు తక్కువ వడ్డీకే రుణాలు అందజేసి వారి ఆర్థికాభివృద్ధికి ఎంతో ఆసరా కల్పిస్తుంది. జిల్లాలో లక్షల మంది మహిళలకు లబ్ధి చేకూరుతుంది.

ప్రశ్న: వైఎస్ఆర్ చేయూత పథకం, ఆసరా, స్త్రీ నిధి, సున్నా వడ్డీ పథకాలతో జిల్లాలో ఎంత మంది చిరు వ్యాపారస్తులు లబ్ధిపొందారు..?

జవాబు: జిల్లాలో వైఎస్ఆర్ చేయూత, ఆసరా, స్త్రీ నిధి, సున్నా వడ్డీ పథకాలతో సుమారుగా 25 వేల మంది మహిళలు చిరువ్యాపారం చేసి ఆర్థికంగా స్థిరపడేందుకు దోహదపడుతుంది. ఈ పథకాల వల్ల మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవడమే కాకుండా తమ కుటుంబాన్ని పోషించుకొనేందుకు ప్రభుత్వం ప్రోత్సాహం అందజేస్తుంది. ఒక్క వైఎస్ఆర్ చేయూత పథకంలో ఎస్‌సి, బిసి, మైనార్టీ వర్గాలకు చెందిన మహిళలు (45-60 ఏళ్ల మధ్య వయస్సు కలిగిన) నగదు సాయం అందిస్తున్నాం. చిరువ్యాపారులు, చేతి వృత్తులు చేసుకొని జీవిస్తున్న మహిళలకు ఒక్కొక్కరికి రూ.11వేలు నగదు అందజేస్తు న్నాం. అంతే కాకుండా పొదుపు సంఘాలల్లో సీనియర్ సభ్యులకు స్త్రీనిధి పథకంలో 11 శాతం వడ్డీకే రుణ సౌకర్యం కల్పిస్తున్నాం.

ప్రశ్న: ప్రభుత్వం అమలు చేస్తున్న వైఎస్ ఆర్ చేయూత పథకం మహిళా చిరు వ్యాపారులకు ఏ మేరకు దోహద పడుతుంది..?

జవాబు: ప్రభుత్వం ఏటా అందిస్తున్న చేయూత సాయంతో పాటు బ్యాంకులు, స్త్రీ నిధి ద్వారా మహిళలకు రుణాలు మంజూరు చేయిస్తున్నాం. దీంతో వారు చేస్తున్న చిరు వ్యాపారానికి చేయూత నగదు, బ్యాంకు రుణాలు ఎంతో ఉపయోగపడుతున్నాయి. ఈ ఏడాది కూడా చిరు వ్యాపారాలపై ఆసక్తి ఉన్న మహిళలను గుర్తించి, ప్రోత్సాహించేందుకు ఇప్పటికే ప్రణాళికలు సిద్ధం చేశాం. మహిళలందరూ స్వయం ఉపాధి వైపు అడుగులు వేసి ఆర్థికాభివృద్ధి సాధించాలనేది ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. చేయూత లబ్ధిదారులు అందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. మహిళలు స్వశక్తితో ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వైఎస్ఆర్ చేయూత పథకం జిల్లాలో సత్ఫలితాలనిస్తోందన్నారు.

ప్రశ్న: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న వైఎస్ఆర్ చేయూత పథకంలో ఎంత మంది మహిళలకు లబ్ధి చేకూరుతుంది..?

జవాబు: జిల్లాలో వైఎస్ఆర్ చేయూత పథకంలో మొదటి విడతగా 1,04,597 మంది లబ్ధిదారులకు వారి బ్యాంకు ఖాతాల్లో రూ.196.12 కోట్లు నగదు ప్రభుత్వం జమచేసింది. రెండవ విడతగా 1,15,563 మంది లబ్ధిదారులకు వారి బ్యాంకు ఖాతాల్లో ప్రభుత్వం రూ. 216.68 కోట్లు నగదు జమచేసింది. జిల్లా పునర్విభజన జరిగిన తరువాత 1,23,838 మంది లబ్ధిదారులకు ప్రభుత్వం వారి బ్యాంకు ఖాతాల్లో రూ.232.20 కోట్లు నగదు జమచేసింది. జిల్లా విభజన జరిగిన తరువాత లబ్ధిదారుల సంఖ్య గణనీయంగా పెరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకం అమలు చేసిన మూడేళ్లలో జిల్లాలో 3,43,998 మంది లబ్ధి దారులకు రూ.645 కోట్ల నగదు అందజేసింది. మహిళలందరూ స్వయం ఉపాధి వైపు అడుగులు వేసి ఆర్థికాభివృద్ధి సాధించాలన్నదే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం.



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

జిల్లా స్థాయి చెకుముఖి పోటీలు

ప్రజాశక్తి-దగదర్తి

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జిల్లాస్థాయి చెకుముఖి పోటీలను ఆదివారం స్థానిక జిల్లా ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. పాఠశాల నుంచి జక్కా వెంకయ్య విజ్ఞాన కేంద్రం వరకు ర్యాలీ చేపట్టారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, మెమెంటోలను అందజేశారు. ఈ సందర్భంగా జనవిజ్ఞానవేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి మాదాల రాము మాట్లాడుతూ గతంలో లాగ అని పాఠశాలలో చెకుముకి పోటీలో నిర్వహించగా జిల్లా స్థాయికి 48 టీములను ఎంపిక చేసినట్లు, వాటిలో ఆదివారం జరిగిన చెకుముకి పోటీలకు 30 టీములు పాల్గొన్నాయని తెలిపారు. వారిలో రాష్ట్రస్థాయి చెకుముకి పోటీలకు ఎంపికైన నెల్లూరుకు చెందిన ప్రభుత్వ పాఠశాల అయినా కె.ఎస్.ఆర్. మున్సిపల్ హైస్కూల్లో చెందిన విద్యార్థులు అదేవిధంగా కందుకూరు చెందిన ప్రయివేటు పాఠశాల బి.ఆర్.పాఠశాల విద్యార్థులు కూడా ఎంపికైనట్లు తెలిపారు. కార్యక్రమంలో జెవివి నాయకులు విద్యాచరన్, ప్రజా వైద్యశాల రామచంద్రారెడ్డి వైద్య అధికారి శీను నాయక్, ఆకుల రమణయ్య, ఎస్ శంకర్, విజయ్‌కుమార్, కృష్ణారెడ్డి, వి పెంచలయ్య, జి కామయ్య, కరిముల్లా, పి బుజ్జయ్య, ఆనంద్ రామ్ సింగ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బహుజనులు రాజ్యాధికారం సాధించాలి

ప్రజాశక్తి-అల్లూరు : భారతదేశంలో బహుజనులు రాజ్యాధికారం సాధించాలని దళిత నాయకులు పంగులూరి ప్రసాద్ పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని బోర్డు స్కూల్‌లో అంబేద్కర్ సిద్ధాంతంపై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులవివక్షతను కూకటి వేళ్లతోసహ పెకిలించేందుకు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఎన్నో పోరాటాలు చేశారని గుర్తు చేశారు. ఏళ్ల తరబడి అంటరానితనం పాటిస్తున్న మనువాదపు బానిస సంకెళ్లను జ్ఞానం ద్వారా తెంచి వేశారని హర్షం వ్యక్తం చేశారు. నెహ్రూ, గాంధీ, పటేల్ అప్పటి అధికారంలో ఉన్న కాంగ్రెస్ నాయకులు దళితులకు ఏమీ చేయలేదని వివరించారు. ఈ దేశ ప్రజల స్వాతంత్ర్యం కోసం గాంధీ ఏనాడు నిరాహార దీక్ష చేయలేదని కేవలం దళితుల రాజకీయ రిజర్వేషన్లు అడ్డుకోవడం కోసం ఎర్రవాడ జైలులో నిరాహార దీక్ష చేపట్టారని తెలిపారు. స్త్రీలకు హక్కులు, హిందూ కోడ్ బిల్, 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు భారత రాజ్యాంగంలో బాబాసాహెబ్ పొందుపరిచారన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రాజ్యాంగానికి తూట్లుపొడుస్తూ హక్కులను హరించి వేస్తుందని దుయ్యబట్టారు. దళితులకు ఒక రోల్ మోడల్ కాన్షీరామ్ అంటూ ప్రశంసల వర్షం కురిపించారు. అంబేద్కర్ ఆలోచన విధానాన్ని పుణికి పుచ్చుకున్న ఆయన సైకిల్‌పై ప్రచారం చేపట్టి ఉత్తరప్రదేశ్‌పై నీలి జెండాను ఎగరవేశారని తెలియజేశారు. ఈ సందర్భంగా హైకోర్టు న్యాయవాది కలిచేటి వెంకట్రావు మాట్లాడుతూ బాబాసాహెబ్ సిద్ధాంతాన్ని ప్రతి ఒక్కరూ ఆచరించాలని కోరారు. అంబేద్కర్ ఒక వర్గానికి నాయకుడు కాదని అన్ని వర్గాలకు సమానత్వాన్ని చాటి చెప్పారనన్నారు. కొంతమంది అగ్రవర్ణాలు ఆయనపై విష ప్రచారాన్ని చేపట్టినట్లు తెలియబరిచారు. బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి నుండి దళితులపై అత్యాచారాలు, దాడులు, అరాచకాలు, హత్యలు పెచ్చుమీరి పోతున్నాయని విచారం వ్యక్తం చేశారు. ప్రధానంగా రిజర్వేషన్లు తీసివేసి ప్రయివేట్‌పరం చేయడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. కార్యక్రమంలో ఎల్లు సాల్మన్‌రాజు, దాసరి పోలయ్య, పందల కృష్ణయ్య, నక్క యాదగిరి, పంగులూరు సుధాకర్ తదితరులు ఉన్నారు.



న్యాయ విజ్ఞాన సదస్సు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : మైనారిటీస్ డే సందర్భంగా ఆదివారం మండల న్యాయ సేవాసంస్థ ఆధ్వర్యంలో నువ్వురుపాడు గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమం ముఖ్య అతిథులుగా పాల్గొన్న సీనియర్ సివిల్‌జడ్జీ బి.రాజేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో మైనార్టీలకు సంబంధించి చట్టాలు గురించి వివరించారు. అలాగే ఆస్తి హక్కులకు సంబంధించిన చట్టాలు గురించి వివరించారు. కార్యక్రమంలో లోక్‌అదాలత్ మెంబర్లు ఎం.వెంకటేశ్వర్లు, బార్ సెక్రెటరీ మాల్యాద్రి, ఆత్మకూరు ఎస్ఐ శివ శంకర్ రావు, నువ్వురుపాడు పంచాయతి సెక్రటరీ, ప్రజలు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న రాజేష్

21న రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు

ప్రజాశక్తి-కావలి

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా 21వ తేదీన రాష్ట్రంలోని 175 నియోజకవర్గాలలోనూ, రాష్ట్రం వెలుపల అనేక ప్రాంతాల్లో భారీ రక్తదాన శిబిరాలను నిర్వహిస్తున్నట్లు రెడ్‌క్రాస్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ ఆరుమళ్ల శ్రీధర్‌రెడ్డి తెలిపారు. ఆదివారం కావలి రెడ్‌క్రాస్ రక్తకేంద్రంలో రక్తదాన శిబిరాల ఏర్పాట్లపై వాలంటీర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ, ఆ రోజు నూతన రక్తదాతల నమోదు కార్యక్రమం కూడా చేపట్టాలన్నారు. ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి పర్యవేక్షణలో ఈ కార్యక్రమాలన్నీ పర్యవేక్షిస్తారని తెలిపారు. రాష్ట్రంలో ప్రతీ నూతన జిల్లాలో ఆధునిక వసతులతో రెడ్‌క్రాస్ రక్తకేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని, రక్తం కొరత కారణంగా ఎవరూ చనిపోకూడదన్నదే తమ లక్ష్యమని వివరించారు. రక్త సేకరణలోనూ, యువతను రెడ్‌క్రాస్ ఉద్యమంలో భాగస్వామ్యం కల్పించంలోనూ, ఇతర సేవా కార్యక్రమాలలోనూ కావలి రెడ్‌క్రాస్ శాఖ రాష్ట్రంలోని అన్నీ ఉపశాఖల కంటే ప్రథమ స్థానంలో ఉందని, అందుకు పథకాలను ప్రారంభిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఇటీవల అత్యధిక సంఖ్యతో రక్తదాన శిబిరం నిర్వహించిన టీం సేవియర్స్‌కు ట్రోఫి బహూకరించారు. అనంతరం కావలి రక్తకేంద్రానికి రెడ్‌క్రాస్ జాతీయశాఖ సమకూర్చిన నూతన రక్తనిధి పరికరాలను కావలి మున్సిపల్ కమిషనర్ శివారెడ్డితో కలసి ప్రారంభించారు. కార్యక్రమంలో కావలి రెడ్‌క్రాస్ ప్రతినిధులు డాక్టర్ బెజవాడ రవికుమార్, డి.రవిప్రకాష్, డి.సుధీర్‌నాయుడు, జి.ప్రసన్నాంజనేయులు, కలికి శ్రీహరిరెడ్డి, కె.హరినారపరెడ్డి, యం.పార్వతీశంకర్, డాక్టర్ రేవంత్ కుమార్, డాక్టర్ రమ్య, ప్రణీత్, హర్ష, వినీల్, కీర్తి, సౌందర్య, రమణ్, సుందర్ తదితరులు పాల్గొన్నారు.



రిజిస్ట్రేషన్ తప్పనిసరి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని ఆత్మకూరు నియోజకవర్గంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు రక్తదానం చేసేందుకు రిజిస్ట్రేషన్లు భారీ స్థాయిలో జరిగేలా చర్యలు తీసుకోవాలని ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా చేజర్ల మండలం నెర్నూరు సచివాలయం పరిధిలోని కొల్లపనాయుడుపల్లిలో ముఖ్యమంత్రి జన్మదినం సందర్భంగా ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ద్వారా రిజిస్ట్రేషన్లకు సంబంధించి ఫారంను వైసిపి నాయకులు, సోషల్ మీడియా కన్వీనర్లతో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో మహోన్నత ఆశయాలతో ప్రజల సంక్షేమం కోసం పరితపిస్తున్న ముఖ్యమంత్రి జన్మదినం సందర్భంగా ఇలాంటి రక్తదాన శిబిరాలు నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు. రక్తదానం ప్రాణదానంతో సమానమని, ప్రతిఒక్కరూ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.

మాచర్లలో అరాచకం : టిడిపి

ప్రజాశక్తి-కావలి

మాచర్లలో వైసిపి నేతల దాడులను ఖండిస్తూ, ఆదివారం కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు ఆదేశాల మేరకు పార్టీ కార్యాలయంలో పత్రికావిలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు మాట్లాడుతూ టిడిపి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమంలో భాగంగా పర్యటిస్తున్న మాచర్ల నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి జూలకంటి బ్రహ్మారెడ్డిపై అసూయతో వైసిపి గుండాలు కార్యాలయాన్ని ధ్వంసం చేయడం, మోటార్ బైకులు, కార్లుధ్వంసం చేయడంపై మండిపడ్డారు. నిందితులకు వీరికి పోలీసుల సహకారం అందడం నీచమైన చర్యగా అభివర్ణించారు. స్థానిక శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణ అండ చూసుకొని దాడికి యత్నించిన వైసిపిలోని తూరకా కిషోర్ వర్గానికి బుద్ధి చెబుతామని తెలుగుతమ్ముళ్లు హెచ్చరించారు. ప్రతిపక్ష నేతలపై దాడులు చేయడం సమంజసం కాదని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ప్రజల ఆస్తులకు, ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అరాచక శక్తులు పెట్రేగి పోతున్నా పోలీసులు చూస్తూ ఊరుకుండటం సరి కాదన్నారు. ముఖ్యమంత్రికి ప్రజలే బుద్ధి చెబుతారని, రాబోయే ఎన్నికల్లో గెలిచేది టిడిపి అని తెలిపారు. సమావేశంలో గుత్తికొండ కిషోర్‌బాబు, జ్యోతి బాబురావు, బొగ్గవరపు శ్రీనివాసరావు, డాక్టర్ ఏగూరి చంద్రశేఖర్, తటవర్తి వాసు, షేక్ మస్తాన్, దావులూరి దేవకుమార్, కోట రమేష్, కత్తి ఆదిశేషయ్య, గుండ్లపల్లి శివాజీ, చిట్టాబత్తిన మాల్యాద్రి, చలంచర్ల రాజా, అక్కిలిగుంట సూర్యప్రకాష్‌రావు, శాంతికుమార్, అమర జ్యోతి, పసుపులేటి పద్మ, వేటూరి శివ, మంచాల ప్రసాద్, మల్లి రమణయ్య, నేలపాటి మాల్యాద్రి, హరీష్, గోసురవి, నాగేశ్వరరావు, మనోహర్, గొట్టిపాటి రాము, వేణు, నన్నేసాహెబ్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న టిడిపి నాయకులు

ముదివర్తిలో 'ఇదేం ఖర్మ రాష్ట్రానికి'

ప్రజాశక్తి-విడవలూరు

ఇసుకాసురులు ముదివర్తి సంపద దోచు కున్నారని, పరిటాల రవి హత్య ఎలా జరిగిందో.. ప్రజలకు తెలుసు అని మండల పరిధిలోని ముదివర్తి గ్రామంలో ఆదివారం జరిగిన ఇదేం ఖర్మ కార్యక్రమంలో కోవూరు టిడిపి ఇన్‌ఛార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి పేర్కొన్నారు. చెముకుల కృష్ణ చైతన్య, ఇమాం భాషా, మాతురు శ్రీనివాసులు రెడ్డి, చెముకుల శ్రీనివాసులు, హజరత, షేక్ షరీఫ్, సత్యం రెడ్డి, చంద్రశేఖర్, రామిసెట్టి వెంకటేశ్వర్లు, అశోక్, శ్రీకాంత్, పాపారావు, కుడుముల మల్లిఖార్జున తదితరులు పాల్గొన్నారు.

కొడవలూరు పంచాయతీ ఎన్‌టిఆర్ గిరిజన కాలనీలో ఆదివారం ఇదేమీ కర్మ ఈ రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కోటంరెడ్డి అమరేంద్ర రెడ్డీ, మాజీ ఎంపీటీసీ సభ్యులు, బూత్ కన్వీనర్ పత్రా శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్రంలో సంక్షేమ పాలన

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అందజేస్తున్న సంక్షేమ పాలన దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం చేజర్ల మండలం నెర్నూరు సచివాలయం పరిధిలోని కొల్లపనాయుడుపల్లి గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, అధికారులతో కలసి ప్రతి గడపకు వెళ్లి సంక్షేమ లబ్ధి కరపత్రాలను అందచేశారు. ఈ సందర్భంగా ప్రజలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సంక్షేమ పథకాల ద్వారా అందచేస్తున్న లబ్ధి గురించి వివరించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి విచ్చేసిన ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డికి ఘనస్వాగతం పలికారు. అనంతరం ఎంఎల్ఎ మాట్లాడుతూ పేదవానికి మేలు చేసే ప్రభుత్వం ఏదైనా ఉంటే అది వైసిపి ప్రభుత్వమేనని అన్నారు. నవరత్నాల పథకాల ద్వారా పేద వర్గాల ప్రజలకు భరోసా కల్పిస్తున్నారని పేర్కొన్నారు. విద్యారంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుడుతూ నాడు-నేడు కార్యక్రమంలో ప్రభుత్వ స్కూళ్లను కార్పోరేట్‌కు ధీటుగా అభివృద్ధి చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. ఆత్మకూరు నియోజక వర్గం నుడాలో వీలినం కావడంతో 15 వేల పక్కా గృహాలు మంజూరవుతాయని, వాటిని అర్హులైన లబ్ధిదారులకు అందజేసి నిర్మాణాలను ప్రారంభించుకునేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. గ్రామంలో సమస్య లను గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా తెలుసుకుని వాటిని రివ్యూ సమావేశాల ద్వారా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సంక్షేమ పథకాలను వివరిస్తూనే సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి బాలిరెడ్డి సుధాకర్ రెడ్డి, జిల్లాఅధికార ప్రతినిధి పూనూరు రామమనోహర్‌రెడ్డి, ఎంపిపి బాలిరెడ్డి రమాదేవి, జెడ్‌పిటిసి పీర్ల పార్థసారథి, ఎస్‌సి ఎస్‌టి అట్రాసిటీ డివిజన్ సభ్యులు ఎర్రగుంట పెంచలయ్య, చేజర్ల మండల కన్వీనర్ తోమాటి విజయభాస్కర్ రెడ్డి, సొసైటీ అధ్యక్షులు బి.రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మేనిఫెస్టోను చూపుతున్న ఎంఎల్ఎ విక్రమ్‌రెడ్డి

ఉచిత మెగా వైద్య శిబిరం

ప్రజాశక్తి-అల్లూరు : మండలంలోని నార్త్ మోపూరు సమీపంలోని దేవిరెడ్డి శారద చారిటబుల్ ట్రస్ట్‌లో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయగా ప్రముఖ గుండె వ్యాధి నిపుణులు సిఎస్.శ్రీనివాసరాజు విచ్చేసి అనేక మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యుక్త వయసులోనే గుండె జబ్బులతో ఎంతోమంది హఠాన్మరణం చెందుతున్నారని విచారణ వ్యక్తం చేశారు. అందుకు ప్రధాన కారణం పొగాకు, అనేక ఆహారపు అలవాట్లని వివరించారు. అధిక రక్తపోటు, షుగర్ వ్యాధిపై పలు జాగ్రత్తలు పాటించాలని తెలియజేశారు. ప్రధానంగా వ్యాయామం లేకపోవడం కారణంగా అనేకమంది ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. గుండె జబ్బుతో గుర్తించిన వారిని 15 రోజుల లోపల వైద్య చికిత్సలు చేపట్టాలని కోరారు. లేకపోతే వారి ప్రాణానికి ప్రమాదమని తెలిపారు. ఇందులో వైద్యులు శ్రీహర్ష జక్క, టీజీ లక్ష్మీదుర్గ, శశిభరత్‌కుమార్ రెడ్డి, ట్రస్టు నిర్వాహకులు దేవిరెడ్డి దశరథ రామిరెడ్డి, అడ్మిన్ మేనేజర్ ఇందుపూరు అనిల్‌కుమార్‌రెడ్డి తదితరులున్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి అందజేత

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు నియోజకవర్గ ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి నెల్లూరులోని క్యాంపు కార్యాలయంలో బాధితులకు ఆదివారం ముఖ్యమంత్రి సహానిధి చెక్కును అందజేశారు. తమ చిన్నారికి అనారోగ్యంతో బాధపడుతుందని ఆసుపత్రిలో ఆపరేషన్ కోసం ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి నిధులు మంజూరు చేయించాలని ఆత్మకూరు మండలం వాసిలి గ్రామానికి చెందిన అత్తిపాటి నందిని, అత్తిపాటి వెంకటరమణయ్య అనే దంపతులు ఎంఎల్ఎకు విన్నవించారు. స్పందించిన ఆయన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి విన్నవించి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వారి పాప ఆపరేషన్ కోసం అవసరమైన రూ.10లక్షల నగదును మంజూరు చేయించారు. ఆదివారం నెల్లూరులోని క్యాంపు కార్యాలయంలో ఆ దంపతులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కును వారికి అందజేశారు. ఈ సందర్భంగా ఆ దంపతులు ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డిగారికి కతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా ఎఎస్‌పేట మండలం అనుమసముద్రంకు చెందిన పామూరు సుబ్బయ్యకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన రూ.65వేల చెక్కును అందజేశారు.



భూమిని కల్పించాలని జవాన్ ఆవేదన

ప్రజాశక్తి-అల్లూరు

కార్గిల్ యుద్ధంలో పాల్గొన్న రిటైర్డ్ ఆర్మీ జవాన్ గంగపట్నం పాపయ్య తనకు ప్రభుత్వం నుంచి వచ్చే భూమి అందలేదని, అధికారులు ఆ విధంగా చర్యలు తీసుకోవాలని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. యుద్ధంలో గెలిచినా జీవితంలో ఓడిపోయానంటూ బాధితుడు తెలిపాడు. సరిహద్దుల్లో జరిగిన పోరాటంలో తన కాళల్లో బుల్లెట్లు దూసుకు వెళ్లినా యుద్ధంలో పోరు సాగించానని తెలియజేశారు. కాగా యుద్ధ భేరిలో విజయం సాధించిన జవాన్లను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపణలు వ్యక్తపరిచారు. 2008 సంవత్సరం నుండి ప్రభుత్వ భూమి కోసం పోరాటం చేస్తూ అలసి సొలసిపోయానని బాధితుడు పేర్కొన్నారు. ఆర్మీలో పనిచేస్తూ రిటైర్మెంట్ అయిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ఉద్యోగం చేసే హక్కు ఉంటుందని తనకు అలాంటి యోగంలేదని వ్యాఖ్యానించారు. ఆర్మీలో పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన ప్రతి ఒక్కరికి 5 ఎకరాల ప్రభుత్వ భూమిని ఇవ్వాల్సి ఉండగా ఇంతవరకు అధికారులు ఇవ్వకుండా పక్షపాతం చూపిస్తున్నారని బోరున విలపించారు. ఇళ్ల స్థలం ఇవ్వాలని జిఒలో ఉన్న ఇంతవరకు అమలు కాలేదని వివరించారు. ముగ్గురు సంతానం కాగా ఒక అబ్బాయి మరణించాడని భార్య గుండె జబ్బుతో అనారోగ్య పాలై మంచం పట్టిందని ఇలాంటి దుస్థితి మరెవరికీ రాకూడదన్నారు. కాగా కుటుంబ పరిస్థితి అధ్వానంగా ఉన్న స్థితిలో జిల్లా కలెక్టర్, కావలి ఆర్‌డిఒ, తహశీల్దార్ కార్యాలయాలకు పలుమార్లు వెళ్లినా లెటర్ ఇంటికి వస్తుందని చెబుతూ కాలయాపన చేస్తున్నారనన్నారని కంటతడి పెట్టారు. తన కళ్ల ముందే ఎన్నో ప్రభుత్వాలు మారాయని అడ్డగోలుగా ప్రభుత్వ భూములు అప్పణంగా దోచుకుంటున్నా.. తనకి మాత్రం భూమిని కేటాయించలేదని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకనైనా జిల్లా ఉన్నతాధికారులు తగు విచారణ చేపట్టి 5 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించాలని బాధితుడు కోరుతున్నారు.

